ఎంపీ సీఎం రమేష్ పీఏగా తులసీరామ్

విశాలాంధ్ర - పెందుర్తి: అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ వ్యక్తిగత సహాయకునిగా సాగునీటి యాజమాన్య సంస్థ చోడవరం కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న బి.తులసీరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ పట్టన్ శెట్టి ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా అనకాపల్లి ఎంపీగా ఎన్నికైన సీఎం రమేష్ తులసి రామును తన వ్యక్తిగత సహాయకునిగా నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీంతో నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న తులసీరాముకు ఉద్యోగ బాధ్యతల నుంచి వెసులుబాటు కల్పించి డిప్యుటేషన్‌పై ఎంపీ రమేష్ పీఏగా నియమించారు.

పువ్వులను నాశనం చేస్తున్న కొత్తరకం వేరియంట్

మల్లె తోటలు నాశనం చేస్తున్న కొత్త రకం పురుగులు

పువ్వుల రైతులు గుండెల్లో గుబులు పెట్టుబడి కూడా రాని వైనం

విశాలాంధ్ర - ఆనందపురం: పురుగుల మందులకే డబ్బులు దారపోస్తున్నామని రైతన్నలు దిగాలు చెందుతున్నారు. మారుతున్న కాలానికి ప్రజలు జీవన స్థితిగతులకు అనుకూలంగా ప్రతి మనిషి కాయ కష్టం చేసుకుని బ్రతుకుతున్న పరిస్థితులు అందులో రైతన్న అనే వాడు కీలకం. రైతు తన శ్రమని పెట్టుబడిగా పెట్టి వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాడు కానీ అలాంటి రైతే ఈరోజు అప్పుల్లో మునిగిపోతున్నాడు. వేసవికాలం వచ్చిందంటే పువ్వులతో రైతులు బిజీ బిజీగా వ్యవసాయాన్ని సాగు చేస్తుంటారు. ఏప్రిల్ నుండి నవంబర్, అక్టోబర్ వరకు సుమారుగా పువ్వులు సీజన్‌గా చెప్పుకో వచ్చు, అందులో ముఖ్యమైనవి మల్లె, విరజాజులు, కనకాంబరాలు, బంతి, మందారం మొదలగు పువ్వులను మార్కెట్లో క్రయవిక్రయాలు జరుపుకుంటారు. కానీ ఈ సంవత్సరం పువ్వులు రైతులకు రాబడి అంతంత మాత్రమే. ఎందుకనగా మల్లె పువ్వులకు కొత్తరకం వేరియంట్ పసుపు కలర్ పురుగు రూపంలో పంటను సర్వ నాశనం చేస్తుంది. పువ్వులను లోపల నుండి కీటక నాశనంగా తయారు చేస్తుంది. తద్వారా మల్లె రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అనేక రకాల మందులు తెచ్చి పిచికారి చేసినప్పటికీ కూడా ఆ భయంకర కీటక నాసిని అయితే తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. పంటలు సాగు చేసి పెట్టుబడి పెట్టిన సమయానికి తీరా పురుగు రూపంలో పంటను నామరూపాలు లేకుండా నాశనం చేస్తుంది. అనేక రకాల పురుగులు మందులు తెచ్చి జల్లినా కూడా పువ్వుల తోటల్లో ఎటువంటి మార్పు లేదు. రోజురోజుకీ పువ్వుల దిగుబడి తగ్గిపోవడంతో పాటు పువ్వులు ద్వారా వచ్చే రాబడి పురుగుల మందులకే రావడం లేదని రైతన్నలు లబో దిబోమంటున్నారు. అసలు ఈ వైరస్ ఎలా నాశనం అవుతుందో తెలియడం లేదని ప్రభుత్వం సంబంధిత రైతు భరోసా కేంద్రాల అధికారులు చొరవ తీసుకొని ఈ కీటక నాసిని అరికట్టే మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

వీసీ ప్రసాద్ రెడ్డి అక్రమాలపై విచారణ జరిపించాలి

ఏఐవైఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ: ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డిపై తక్షణమే విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన నిరాహార దీక్షకి ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్), ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు యు.నాగరాజు, వై.రాంబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా యూనివర్సిటీలో అక్రమ పద్ధతిలో పీహెచ్‌డీలు ఇవ్వడం, యూనివర్సిటీకి వచ్చిన నిధులను దారి మళ్లించడం వంటివి చేసారని అన్నారు. వైసీపీ కార్యకర్తలా అనేక పార్టీ కార్యకలాపాలను యూనివర్సిటీ కేంద్రంగా నిర్వహించి యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించిన ప్రసాద్ రెడ్డిపై విచారణ జరిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే తొలగించిన గెస్ట్ ఫ్యాకల్టీలను తిరిగి నియమించాలని, అడ్డదారిలో అక్రమంగా నియమితులైన ఎయిడెడ్ ఫ్యాకల్టీలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన, నాయకులు పాల్గొన్నారు.

22న మూడవ విడత చందన సమర్పణ

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారికి మూడవ విడత చందన సమర్పణ ఈనెల 22న జేష్ఠ పౌర్ణమి సందర్భంగా జరుగనుంది. ఇప్పటివరకు వైశాఖ శుద్ధ తదియ (అక్షయతృతియ) రోజు తొలివిడతగా 125కేజీలు, వైశాఖ పౌర్ణమి స్వామికి రెండో విడతగా 125 కేజీలు, జేష్ఠపౌర్ణమి రోజున మూడవ విడతగా 125 కేజీలు, నాలుగవ విడత రానున్న ఆషాడ పౌర్ణమి రోజున వైదిక సాంప్రదాయం ప్రకారం సుగంధ పరిమళాలను అద్దిన వచ్చి చందనం స్వామివారికి మరో 125కేజీలు సమర్పించటం జరగనుందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్ తెలిపారు.

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చారిత్రాత్మక నిర్ణయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని జనసేన నాయకులు డాక్టర్ మహమ్మద్ సాదిక్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ ఫైల్‌పై సంతకం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది మహిళా రైతులకు లబ్ధి చేకురుస్తుంది అని సాదిక్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని చారిత్రాత్మిక నిర్ణయాలు పవన్ కళ్యాణ్ తీసుకోబోతున్నారన్నారు.

శ్రీ ప్రకాష్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - పాయకరావుపేట: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ ప్రకాష్ విద్యార్థులు యోగా దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక యోగాసనాలను ప్రదర్శించారు. నిత్యం యోగాసనాలు వేయుట ద్వారా విద్యార్థులలో మంచి జ్ఞాపక శక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని, మనసులోని అంతర్గత శక్తి ప్రవంతులను, అతీంద్రీయ కేంద్రాలను తెరవగలిగే శారీరక భంగిమలే ఆసనాలని, ఇవి శారీరక మానసిక స్థితిని తెలియజేస్తామన్నారు. ఈ సందర్భంగా పలు జాతీయ స్థాయి యోగా పోటీలలో బహుమతులు సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు క్లిష్టమైన ఆసనాలను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మంత్రి నారాయణ కలిసిన టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.నారాయణను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు సారథ్యంలో ఆ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని ఈ సందర్భంగా సత్కరించారు. రాష్ట్రంలో మరోసారి మున్సిపల్ శాఖ మంత్రిగా నారాయణ నియామకం కావడం రాష్ట్ర టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. పట్టణీకరణ, సుందరీకరణకు మున్సిపల్ మంత్రి నారాయణ సారథ్యంలో రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో అంకితభావంతో పని చేస్తారని, తమ విభాగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రికి తెలియజేశారు.

నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు

విశాలాంధ్ర - ఆనందపురం: పాఠశాలలు కళాశాలలు ప్రారంభం నాటి నుండి వారం రోజులుగా మోటారు వాహన తనిఖీ అధికారులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బోయపాలెం, సింహాచలం, కొమ్మాది తదితర ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాల బస్సులపై ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా 2 పాఠశాల బస్సులు, 2 స్కూలు ఆటోలు, వాటితో పాటు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందని, 13వ తేదీ నుండి ఇప్పటివరకు సుమారుగా 27 కేసులు నమోదు చేసి ఒక బస్సును సీజ్ చేసామని మోటార్ వాహన తనిఖీ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు కే.ప్రవీణ్ కుమార్, గణేష్ రెడ్డి, మన్మోహన్, మాధవి రాజారావు, సుమన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సాగర్‌నగర్: స్థానిక 8వ వార్డు చిన్న రిషికొండ హైస్కూల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షులు గోపి, జనసేన అధ్యక్షులు శేఖర్ శీను బాబు, తొమ్మిదో వార్డ్ అధ్యక్షులు రాంబాబు, బీజేపీ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీను దొరబాబు, బీసీ సెల్ అధ్యక్షులు దువ్వి పరమేశం, తెలుగు యువత అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో గవర్నమెంట్ ఉన్నత పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం మనకు దక్కిందని చెప్పారు.

విలువలకు నిలువుటద్దం రామోజీరావు: ఎంపీ శ్రీభరత్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తెలుగు పత్రికా రంగంలో విలువలతో ఈనాడు పత్రికను నడిపిన చెరుకూరి రామోజీరావు విలువలు, పట్టుదలకు నిలువుటద్దంగా నిలిచారని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ అన్నారు. గురువారం శివాజీపాలెంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ప్రచురించి ప్రజా పత్రికగా ఈనాడు వెలుగొందిందని కొనియాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పలు అధికార పాలకపక్షంలో ఉన్న పార్టీల విధానాలను ప్రశ్నించి మంచి మార్పును తీసుకురావడంలో ఈనాడు పత్రిక కీలకంగా వ్యవహరించిందన్నారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ముందుచూపు, పట్టుదలతో తాను అనుకున్న లక్ష్యాలను సాధించిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈనాడు పూర్వ ఎడిషన్ ఇన్చార్జి సర్వేశ్వరరావు, రామోజీ గ్రూపు సంస్థల మాజీ ఉద్యోగస్తులు దాసరి శివ కుమార్ రెడ్డి, జి.సత్యనారాయణ, జి.మూలకోటి, సుబ్బయ్య, అర్.శ్రీనివాసరావు, ఏవీ సత్యనారాయణ, పేడాడ రమేష్, సత్య ప్రసాద్, అరుణ్ కుమార్, రాజేష్ పాడి, ఆర్‌వీ రమణ, ఎస్.నారాయణరావు, పట్టేపు నాగేశ్వరరావు, ఆర్ఎస్‌బి కృష్ణారావు, రాధ కృష్ణా, నాగేశ్వరరావు, బోడాల సత్యనారాయణ, రౌతు శ్యామలరావు, జి.మహేష్, ఈనాడు ఏజెంట్లు, మాజీ ఏజెంట్లు, సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు.

6 నెలల్లో లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తాం

టిడ్కో ఇళ్లను పరిశీలించిన భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - పీఎం పాలెం: వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన టిడ్కో ఇళ్లను 6 నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య మిస్తుందని ఆయన తెలిపారు. 6వ వార్డు పి.ఎం.పాలెం లాస్ట్ బస్టాప్ దగ్గర నిర్మాణ దశలో వదిలేసిన టిడ్కో ఇళ్లను గురువారం పరిశీలించారు. అర్బన్ ప్రాంతంలో మురికివాడలు పెరగకుండా టిడిపి ప్రభుత్వం రూపొందించిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వదిలేసిందని విమర్శించారు. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఇళ్లను హాల్, బెడ్ రూం, కిచెన్, బాత్రూంలు ఉండేలా డిజైన్ చేశామన్నారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేసేలా చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల అర్హతల విషయంలో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కారం చేస్తామన్నారు. నిర్మాణానికి నోచుకోని హుద్ హుద్ ఇళ్లను పూర్తి చేయడంపై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు. బక్కన్నపాలెంలో 6 ఎకరాల్లో 8 బ్లాకుల్లో 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల 384 టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. 254 మందికి రూ.5.41 కోట్ల రుణాలు కూడా అందించడం జరిగిందన్నారు. భీమిలి నియోజకవర్గానికి 3,380 టిడ్కో ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పు 13 లక్షల కోట్లకు చేరిందని, రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబట్టారు. ప్రతి శాఖలో జరిగిన అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, 4 వేలకు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యం పెంపు ఫైళ్లపై సంతకం చేసి అన్న మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ భీమిలి ఇన్చార్జి రామానాయుడు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు స్ఫూర్తితో విద్యకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - భీమిలి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో రాష్ట్రంలో ఉండే ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలతో బోధన తరగతులకు శ్రీకారం చుడుతున్నారని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పాఠశాల, మహాత్మా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు విద్యాకానుక కిట్లను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో కలసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి విద్యే ప్రామా ణికమని అన్నారు. 2014-19 సంవత్సరంలో విద్యాశాఖమంత్రిగా పనిచేసిన నేటి మన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గంలో ఉండే ప్రతీ పాఠశాలను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారని అన్నారు. నూతన భవనాలతో పాటు మౌళిక వసతుల ఏర్పాటుకు ఎక్కడా రాజీ పడకుండా అభివృద్ధి బాటవైపు అడుగులు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్, టి.వి.సతీష్ కుమార్, నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, కాసరపు ఎల్లాజీ, కందుల సుందర్‌రావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, పుక్కళ్ళ లక్ష్మణ, పాఠశాల ఉపాధ్యాయులు రమ, ప్రసన్న కుమారి, నూకరాజు, రాము, సత్యనారాయణ, మహేశ్వరరావు, కె.ఆర్.ఎల్.ఎన్.కె.రావు, పి.దుర్గాదేవి, ఎల్.భవాని తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేస్తూ కేంద్రప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, కో-కన్వీనర్ కె.కుమార్‌మంగళం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని, ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్ కార్మికులకు, ప్లాంట్‌కు నష్టం చేసే విధానాలను అమలు చేస్తున్నారని తక్షణమే వీరిని కేంద్ర ప్రభుత్వం రీ కాల్ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యా రంగ సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్తంగా పోరాటం చేస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కెంగువ అచ్యుత్ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు అన్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ సి 121 ప్రకారం 25% శాతం పేద విద్యార్థులకు కేటాయించవలసి ఉందని, ఆ దిశగా కార్పొరేట్ విద్యా సంస్థలు అమలు చేయడం లేదన్నారు. 1వ తరగతికి 11 వేల నుంచి 15000 వరకు పుస్తకాలతో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు రెండు మూడు బ్రాంచ్‌లకు పర్మిషన్ తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్లో నడుపుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం ఆ విద్యా సంస్థల పైన కన్నెత్తి కూడా చూడడం లేదని పేర్కొన్నారు. సీబీఎస్సీ పేరుతో అనుమతులు లేకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.

కొమ్మాదిలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భూములు కోల్పోయిన రైతులకు ఇస్తామన్న ఇళ్ళు వెంటనే ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ జేసీకి సీపీఎం నేతలు వినతిపత్రం అందజేశారు. విశాఖ రూరల్ మండలం జీవీఎంసీ 6వ వార్డు పరిధిలో కొమ్మాది, రేవళ్ళపాలెం, బక్కన్నపాలెం గ్రామంలో పేద రైతులకు (దళిత వెనుకబడిన వారు) 1976లో సర్వే నెంబర్లు 96 నుండి 101 వరకు గల భూములు సుమారు 86 ఎకరాలు ఇచ్చారని, ఒక్కో కుటుంబానికి ఎకరా చొప్పున ఇచ్చారని, ఆ రోజుల్లో రైతులు అప్పులు చేసి భూములను సాగు చేసుకున్నారన్నారు. సొంతంగా నూతులు, బావులు తవ్వుకున్నారని, ఆవులు, గేదెలతో పాటు, కొళ్ళ ఫారాలు నడుపుతూ ఉపాధి పొందారని, ఈ క్రమంలో రైతులంతా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారన్నారు. తమ భూములను తమకు చెప్పకుండా, ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా లాక్కున్నారన్నారు. జవహర్ నెహ్రూ నవోదయ, పోలీసుల శిక్షణా కేంద్రం, సెరీకల్చర్ కార్యాలయం, దివ్యాంగుల ఐటిఐ నిర్మించారని, ఒక్కొక్కటిగా ఈ సంస్థలు నిర్మిస్తున్న క్రమంలో మాకు నష్టపరిహారంగా నివాస గృహాల కోసం ఇంటి స్థలాలు ఇప్పించాలని అనేకసార్లు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగామని, 2016లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్‌టిఆర్ హుదూద్ ఇండ్లు మా భూముల్లో నిర్మించారని, అప్పుడు గుడెసెలు వేసుకుని ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని అనేక రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అయినా ఫలితం లేదన్నారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల జెఎన్‌ఎన్‌వి వద్ద నిర్మించినవి మాకు వెంటనే ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్వీ కుమార్, కె.వి.పి.ఎస్. జిల్లా నాయకులు ఎస్.పైడి తల్లి, మధురవాడ జోన్ కార్యదర్శి డి.అప్పల రాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
శుక్రవారం 21, జూన్, 2024

విశాఖ శారదాపీఠంపై విచారణ జరపాలి

జనసేన నేత పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శారదాపీఠం ముసుగులో రాజకీయ బ్రోకరేజి చేస్తూ వేల కోట్లు అక్రమంగా సంపాదించిన స్వరూపానంద, సాత్మానందలపై సీబీఐ,ఈడీ విచారణ జరపి లెక్కచెప్పని ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. 2019-24 సంవత్సరాల మధ్య అప్పటి ఆంధ్రా, తెలంగాణ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కే.చంద్రశేఖరరావులను మాయమాటలతో, చిత్తశుద్దిలేని రాని పూజలు, యాగాల పేరిట బుట్టలో వేసుకొని రూ.500 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను వీరు కేటాయింపజేసుకొన్నారని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని గురువారం విశాఖలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. తెలంగాణ కోకాపేటలో ఆలయం ఆధ్యాత్మిక పేరిట రూ. 250 కోట్ల విలువైన భూమిని ఉచితంగా పొందిన స్వరూపానంద చీటింగ్ కేసులోఅరెస్టు అయిన సాహితీఇన్ ఫ్రా అధినేతతో కుమ్మక్కై నెలకు కోటి రూపాయల అద్దె వచ్చే విధంగా వాణిజ్య సముదాయం నిర్మించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే జగన్ ప్రభుత్వం నుంచి విశాఖ జిల్లా భీమిలి మండలం కొత్తవలస గ్రామంలో అత్యంత విలువైన 15 ఎకరాల భూమిని వేద విద్య, ధర్మ ప్రచారం పేరిట కేటాయింపజేసుకొని తాము భవిష్యత్‌లో బెంగుళూరు, చెన్నై, కురుక్షేత, మదురై తదితర ప్రాంతాల్లో స్థాపించే పీఠాల అవసరాల కోసం వాణిజ్యపరంగా వినియోగించుకొంటామంటూ లేఖ రాయడం వీరి వ్యాపారకాంక్షకు నిదర్శనమని ఆరోపించారు. బిక్ష ఎత్తుకొంటూ ఆధ్యాత్మిక సేవ చేసే స్వరూపానంద, సాత్మానందల వద్ద వంద కోట్లకు పైగా డబ్బు, కిలోల కిలోల బంగారం ఎందుకు ఉందని ప్రశ్నించారు. 2018లో పీఠం పేరిట కోటి రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ వుంటే అది ఇప్పుడు రూ. 44 కోట్లకు చేరిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఇవి గాక బినామీ పేర్లతో 60 కోట్లకు పైగా డిపాజిట్లు వున్నాయని ఆరోపించారు.ఇంత డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందో సోర్స్ చెప్పకుండా పన్ను పరిధిలోకి రాని ఈ మొత్తాలను స్వాధీనపర్చుకొని విచారణ జరపాలని డిమాండు చేశారు. ఆధ్మాత్మిక పీఠం పేరిట వీరిద్దరు ధర్మ ద్రోహానికి పాల్పడుతున్నారని మూర్తి యాదవ్ ఆరోపించారు. సాటి బ్రాహ్మణుల పొట్టకొట్టడమే కాకుండా, వేద విద్యకు పీఠంలో చేరే అమాయక విద్యార్థులకు భక్తులు, పీఠానికి వచ్చే పెద్దలు ఇచ్చే కానుకలను కూడా సాత్మానంద కుటుంబీకులు నొక్కేస్తున్నారని, స్వాములకు సమర్పించే కానుకలు భక్తులు పీఠం గడప దాటకుండానే అమ్మకానికి వెళ్లిపోతున్నాయని ధ్వజమెత్తారు. వందల కోట్ల నిధులు పీఠం అందుబాటులోవుండగా పీఠానికి వచ్చే భక్తలకు, పెద్దలకు వేద విద్యార్థులను చూపించి వారి అన్నదానం పేరిట చందాలు గుంజడమేమిటని ప్రశ్నించారు. శారదా పీఠంలో ఆస్తుల గొడవలు, సెటిలిమెంట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, గతంలో జగన్ ప్రభుత్వంలో పనులు, పైరవీలు చేయిస్తానంటూ పలువురి నుంచి తీసుకోని కోట్ల రూపాయల కోసం గొడవలు అవుతున్నాయిన మూర్తి యాదవ్ చెప్పారు. ఈ గొడవల తో పాటు పీఠం ఆస్తుల కోసం స్వరూపానందకు ఉత్తరాధికారి సాత్మానంద నుంచి ప్రాణహాణి వుందని ప్రచారం జరుగుతుందని అన్నారు. వీటన్నింటిపై ప్రభుత్వం ద్రుష్టిసారించి వెంటనే ఆస్తులను స్వాధీన పర్చుకొని వీరిపై విచారణ జరపాలని డిమాండు చేశారు.

మోసపూరిత సందేశాలపై అప్రమత్తత

- హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ హెచ్చరిక

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తమ సంస్థను, అధికారులను అనుకరిస్తూ మభ్యపెట్టే (ఇంపర్సనేషన్) నకిలీ వాట్సాప్ గ్రూప్‌లు మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవ హరించాలని కస్టమర్లకు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సూచిస్తోంది. ఇలాంటి విషయాల్లో అత్యంత జాగ్రత్త వహించాలని సంస్థ పేర్కొంది. అలాగే ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ స్టాక్ మార్కెట్లో సూచనాత్మకంగా, కచ్చితమైన రాబడులు ఇప్పిస్తామంటూ ఆఫర్ చేసే స్కీములు లేదా ప్రోడక్టులను సబ్‌స్క్రయిబ్ చేయొద్దని, ఇలాంటివన్నీ చట్టవిరుద్ధమని పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు అనుబంధ కంపెనీగాను, దిగ్గజ బ్రోకింగ్ కంపెనీగాను హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ లిమిటెడ్ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇలాంటి గ్రూప్‌లు అధిక రాబడులు అందిస్తామనే ఆశ చూపి, కీలక సమాచారాన్ని షేర్ చేసుకునేలా, నిధులను బదిలీ చేసేలా కస్టమర్లను మోసగించే అవకాశం ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తాము ఎన్నడూ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వంటి ట్రేడింగ్ క్రెడెన్షియల్స్ కోసం అడగమని కస్టమర్లకు తెలియజేస్తోంది. "ఇన్వెస్టర్లు మోసపూరిత లావాదేవీల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించడం చాలా ముఖ్యం. పూర్తి అధ్యయనం చేసి, విశ్వసనీయ సమాచారం ఆధారంగానే పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవాలి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ నుంచి వచ్చినట్లుగా కనిపించే కమ్యూనికేషన్ యొక్క ప్రామాణికతను ఎల్లప్పుడు ధృవీకరించుకోవాలి. మా అధికారిక మాధ్యమాల ద్వారా మాత్రమే లావాదేవీలు జరిపేలా జాగ్రత్తలు తీసుకోవాలి" అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీడీవో %ఉ%సీవోవో సందీప్ భరద్వాజ్ తెలిపారు. సురక్షితంగా ఉండేందుకు, అధికారిక హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ వెబ్‌సైట్ లేదా ధృవీకరించబడిన యాప్ స్టోర్స్ వంటి విశ్వసనీయ సోర్స్‌ల నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఒకవేళ హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తరఫున పనిచేస్తున్నామంటూ ఏ గ్రూప్స్ అయినా చెప్పినా లేక ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించినా కస్టమర్లు తక్షణమే నిర్దేశిత కస్టమర్ సర్వీస్ టీమ్‌కు ఆ విషయాలను రిపోర్ట్ చేయాలనీ సూచించారు.

యోగ శిక్షణ కేంద్రాలను నెలకొల్పాలి

విశాలాంధ్ర - చోడవరం: అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలుతో, ప్రజలందరూ ప్రతీ ఒక్కరూ యోగ విద్యను అభ్యసించి సంపూర్ణ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఏ.పి.స్టేట్ యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లేటి సతీష్ గురువారం మీడియా కు తెలిపారు. యోగ సాధనతో శారీరకమైన, మానసికమైన ఎన్నో రుగ్మతలను మందులు వాడకుండా తగ్గించుకోవ చ్చునని తెలియజేస్తూ, యోగాని ప్రపంచం మొత్తం విశ్వవ్యాప్తం చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, నిత్య యోగ సాధకులు ఏ.పి. సి.ఎం. నారా చంద్రబాబు నాయుడు కు మీడియా ద్వారా విజ్ఞప్తి చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యం కోసం ఎలా అయితే వందల కోట్లలో ఖర్చు పెడుతున్నారో ప్రతి మనిషి శారీరక ఆరోగ్యంగా మానసిక ఆనందంగా జీవించడం కోసం మన ప్రభుత్వాలు స్కూల్లో చదివే పిల్లలకు, ప్రతి కాలేజీలో చదివే విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలలో యోగా విద్యను ప్రవేశపెట్టాలని కోరారు. మన దేశంలో మరియు మన రాష్ట్రంలో చాలా విశ్వవిద్యాలయాల్లో యోగాలో డిప్లొమా, పీజీ, డిప్లొమా ఎం.ఏ యోగా, యోగా పిహెచ్ డీ, చేసిన చాలామంది ఉపాధి లేని యోగ గురువులు దేశంలోను, రాష్ట్రంలో ఉన్నారు అన్నారు. కావున ప్రతి మండలంలో యోగా శిక్షణ కేంద్రాలు నెలకొల్పి యోగా టీచర్స్ కు ఉపాధి అవకాశాలు కల్పించాలని, 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా అసోసియన్ నుండి కోరుతున్నారు.

అభివృద్ధికి నోచుకోని పాచిమెట్ట

విశాలాంధ్ర - భీమిలి: 2006వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పేద ప్రజల నివాసయోగ్యం కోసం ఊరు ఆనుకొని ఉన్న గోస్తా నది వద్ద ఉన్న పాచిమెట్ట పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు అన్నారు.

పాచిమెట్టపై అధికారులచే సమగ్ర విచారణ జరిపించి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టిలో ఈ సమస్యను పరిష్కార దిశగా మాట్లాడి అవినీతిని వెలికితీసి ప్రజలకి న్యాయం జరిపి నివాసయోగ్యానికి కావాల్సిన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు, బిసి సెల్ అధ్యక్షులు దొంతల సూర్య, భీమిలి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు బంక పైడి ప్రసాద్, యూత్ ప్రధాన కార్యదర్శి దండి చంటి, జిల్లా పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, సీనియర్ నాయకులు రిసు రమణ, భీమిలి సోషల్ మీడియా కన్వీనర్ వందిరి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ కింగ్స్ సాంగ్ విడుదల

- ఏపీఎల్ 2024కి ముందు టీం, అభిమానులకు స్ఫూర్తి నింపడానికి నూతన గీతం

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఈ నెల 30వ తేదీ నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్-2024) కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బి.దశరథ్ రాం రెడ్డి యాజమాన్యంలోని డిఫెండింగ్ ఛాంపియన్ టీం 'రాయలసీమ కింగ్స్'కు చెందిన సాంగ్ "తిప్పర మీసం"ని విడుదల చేశారు. ప్రముఖ ఆల్‌రౌండర్ గిరినాథ్ రెడ్డి నాయకత్వంతో పాటు అనుభవజ్ఞుడైన వివివి అప్పారావు కోచ్‌గా ఉన్న ఈ జట్టు ఈ సీజన్‌లో పటిష్టంగా ఉందని సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల నుండి క్రీడా నైపుణ్యమున్న అండర్ 23 స్టార్లతో జట్టులో సగానికి పైగా యువ క్రికెటర్ల ప్రతిభతో నిండి ఉందన్నారు. ఈ జట్టు గత ఏడాది ఫైనల్లో కోస్టల్ రైడర్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించిందన్నారు. ఈ సీజన్ స్టార్ స్పోర్ట్స్ 1 తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్ ఫ్యాన్‌కోడ్‌లో ప్రసారం చేయబడుతుందన్నారు. వైజాగ్‌లోని వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ/వీడీసీఏ స్టేడియంలో జరగబోయే నూతన సీజన్ కోసం టీం సన్నద్ధమవుతున్నందున పవన్ కుమార్ స్వరపరిచగా, సురేష్ బనిసెట్టి రాసిన ఈ ప్రత్యేక గీతంను జట్టు యొక్క అనితరమైన అభిమానులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కే స్పోర్ట్స్ లిమిటెడ్ సీఈఓ బి.నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ మా కొత్త గీతం 'తిప్పర మీసం'ని ఆవిష్కరించడం మాకెంతో గర్వకారణంన్నారు. ఈ వేడుకను మా అభిమానులతో పంచుకోవడానికి సంతోషిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 3వ సీజన్‌లో భాగంగా జూన్ 30న వైజాగ్ వేదికగా రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్‌తో తలపడనుంది. అనంతరం జూలై 2న వైజాగ్ వారియర్స్‌తో, జూలై 3న మార్లిన్ గోదావరి టైటాన్స్‌తో, జూలై 7న ఉత్తరాంధ్ర లయన్స్‌తో, జూలై 8న బెజవాడ టైగర్స్‌తో పోటీ పడనుంది.

వైసీపీ పాలనలో వ్యవస్థలు విధ్వంసం...

విశాలాంధ్ర - పీఎం పాలెం: వైసీపీ పాలనలో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. టిడ్కో గృహాలను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. రాష్ట్రంలో రెండో స్థానంలో అత్యధిక మెజారిటీతో భీమిలి ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా వార్డులో అడుగుపెడుతున్న ఆయనకి తెలుగు యువత ఉపాధ్యక్షులు, కె వి ఆర్ క్యాటరింగ్ అధినేత గారె గురునాథ్ ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియం నుండి బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. టిడ్కో గృహాలను అధికారులతో సందర్శించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో బాబు నాయకత్వంలో ఎన్నడూ లేని ఘన విజయాన్ని కూటమి అధికారం సాధించిందన్నారు. గత 5 ఏళ్లలో రాష్ట్రం గాడి తప్పిందని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గాడిలోకి పెట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీపై సంతకం పెట్టి పరిపాలన సాగించారన్నారు. 2014-19 బాబు హయాంలో అమరావతి, పోలవరంతో పాటుగా పేద వాడికి ఇల్లు కూడా ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, ఆ నిర్ణయం మేరకే ఏపీలో లక్ష టిడ్కో గృహాలకు శ్రీకారం చుట్టారు అని అన్నారు. ప్రస్తుతం సందర్శించిన ఇల్లులు సర్వే నెంబర్ 114లో 6 ఎకరాల్లో సువిశాల స్థలంలో 8 బ్లాక్లులో సుమారుగా 380 యూనిట్లు నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటికీ 77 రిజిస్ట్రేషన్ కూడా జరిగాయన్నారు. హౌసింగ్‌కు మొదటి ప్రాధాన్యత ఇబ్బడమే కూటమి లక్ష్యమన్నారు. 6 నెలల్లో వీటిని పూర్తి చేసి లబ్దరులకు అందజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజబాబు, శాఖరి శ్రీను, పిల్లా వెంకట రావు, మొల్లి లక్ష్మణ రావు, వాండ్రాసి అప్పలరాజు, కె వి ఆర్ క్యాటరింగ్స్ అధినేత గరే గురునాథ్, మన్యాల సొంబాబు, పోతిన రఘు, దాసరి శ్రీనివాస్, పోతిన అనురాధ, సంతోష్ నాయుడు, రెడ్డి సత్యనారాయణ, బోయి వెంకటరావు, బోయి రమాదేవి, నాగోతి వెంకట అప్పారావు, హౌసింగ్ అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేటీఎంతో భాగస్వామ్యం చేసుకున్న శాంసంగ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , ఈరోజు శాంసంగ్ వాలెట్‌పై విమాన, బస్సు, సినిమా మరియు ఈవెంట్‌ల టిక్కెట్ బుకింగ్‌లను, భారతదేశపు ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ పేటీఎం బ్రాండ్ ను కలిగి ఉన్న ఒన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ప్రారంభించింది. శాంసంగ్ వాలెట్ ద్వారా నేరుగా సౌకర్యవంతమైన మరియు ఇంటిగ్రేటెడ్ బుకింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వినియోగదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం, పేటీఎం ద్వారా విస్తృత శ్రేణి సేవలకు ప్రాప్యతను ఇది సులభతరం చేస్తుంది.

ఈ భాగస్వామ్యంతో, గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఇప్పుడు విమానాలు , బస్సు బుకింగ్‌లు, సినిమా టిక్కెట్‌ల కొనుగోళ్లు మరియు ఈవెంట్ బుకింగ్‌లతో సహా పేటీఎం యొక్క సూట్ సేవలకు సౌకర్యవంతమైన యాక్సెస్‌ను కలిగి ఉంటారు, ఇవన్నీ శాంసంగ్ వాలెట్ లో విలీనం చేయబడ్డాయి.

రోజువారి ఆహారంలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రోజు తీసుకునే ఆహారంలో పోషకాలు కలిగిన పదార్థాలకి ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉందని నటి సోహా అలీ ఖాన్, మాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెరుగైన శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం యోగాను రోజువారీ జీవితంలో చేర్చడం ఎంత ముఖ్యమో పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు.

ముఖ్యంగా బాదంపప్పులో ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం, విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయన్నారు.

ఆనందపురంలో
శ్రీరామ్ ఆటో మాల్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ఎప్పుడు ముందుంటుందని శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్, సీఈవో సమీర్ మల్హోత్రా తెలిపారు. ఆనందపురం మండలం, దుక్కవానిపాలెం చెక్ పోస్ట్ సమీపంలో గురువారం శ్రీరామ్ ఆటో మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన కస్టమర్ యాక్సెస్ కోసం స్టేట్ ఆఫ్ ది హార్ట్ వైజాగ్ రీ లోకేషన్లో ఉనికిని బలపరచడం కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. 2011 సంవత్సరం నుండి 13 సంవత్సరాలగా కస్టమర్లకు మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. ఇప్పుడు నేషనల్ హైవే 16 దగ్గరలో నూతనంగా అన్ని సౌకర్యాలతో యార్డ్ ప్రారంభించామన్నారు. భారీ వాహనాలు, వాణి జ్య వాహనాలు, కార్లు, ద్విచక్ర వాహనాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 18 చోట్ల ఏర్పాటు చేశామని దేశంలో అనేక చోట్ల మా బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. తక్కువ వడ్డీకి ఫైనాన్స్ చేసి అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ మంచి సేవలను అందించే ముఖ్య ఉద్దేశంతో 120కి పైగా బ్రాంచ్లను ఏర్పాటు చేసామన్నారు. ప్రస్తుతం నెలకు 20000 వాహనాలు సేల్ చేస్తున్నామని పార్కింగ్ సౌకర్యం ఫైనాన్స్, డాక్యుమెంట్స్, ఫాస్ట్ ట్రాక్ అలాగే 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం శ్రీరామ ఆటో మాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆటో మాల్ జోనల్ బిజినెస్ హెడ్ రాజశేఖర్, స్టేట్ బిజినెస్ హెడ్ తిమ్మరాజు, శ్రీరామ ఫైనాన్స్ స్టేట్ కలెక్షన్ హెడ్ రమణరాజు, రీజనల్ బిజినెస్ హెడ్స్ బాబు, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వ సముద్రం ఇంజనీరింగ్
నిర్వాహక కార్యకలాపాలు విస్తృతం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశ్వ సముద్ర ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్డర్ బుక్‌తో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల సంస్థ గా పేరుగాంచిందని ఫైనాన్స్, ప్లానింగ్ అండ్ కంట్రోల్ అధ్యక్షులు హరీష్ అగర్వాల్ చెప్పారు. దాని వ్యూహాత్మక పురోగతి ప్రక్రియలో భాగంగా, వి ఎస్ గ్రూప్ దాని కీలక నాయకత్వ స్థానాలను బలోపేతం చేయడమే కాకుండా, అన్ని గ్రూప్ కంపెనీలలో బలమైన కార్యనిర్వాహక శ్రామిక శక్తిని నిర్ధారిస్తూ దాని నిర్వాహక స్థానాలను కూడా బలోపేతం చేస్తోందన్నారు.

అగర్వాల్ తనతో పాటు కార్పొరేట్ ప్లానింగ్ ఎం ఐ ఎస్, రిస్క్ మేనేజ్‌మెంట్, క్యాపిటల్ రైజింగ్ అండ్ స్ట్రక్చరింగ్, క్యాష్ ఫ్లో మేనేజ్‌మెంట్, క్రెడిట్ రేటింగ్, ట్రెజరీ మేనేజ్‌మెంట్ మరియు స్టేక్‌హోల్డర్ మేనేజ్‌మెంట్‌లో అద్భుతమైన నేపథ్యం అనుభవ సంపదను కలిగి ఉన్నారన్నారు.

22న విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర - చోడవరం : ఈ నెల 22న, శనివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అన్నవరం ఫీడర్ పై సరఫరా ఉండదని చోడవరం విద్యుత్ శాఖ ఏ.ఈ.ఈ. శ్రీనివాస రాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం అన్నవరం ఫీడెర్ పై గల వెంకయ్య గారి పేట, అన్నవరం, యద్దవీధి, చైత్ర నగర్, గాంధీ గ్రామం, సిటిజన్ కాలనీ, గోవిందమ్మ కాలనీ, అంకుపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

పరవాడ తహశీల్దార్ పోస్ట్ కోసం పైరవీలు

- సిసిఎల్ఏ నుంచి సిఫార్సులా!!
- గుర్రుగా ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - పరవాడ: అనకాపల్లి జిల్లాలో డిమాండ్ ఉన్న పరవాడ తహశీల్దార్ పోస్ట్ కోసం జోరుగా పైరవీలు సాగుతున్నాయి. గతంలో ఇక్కడ వివిధ హోదాల్లో పనిచేసిన వారు తిరిగి ఇక్కడ తిష్ట వేసేందుకు పైరవీలు సాగిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో జరిగే తొలి బదిలీలు కావడంతో పరవాడపై కన్నేసి గతంలో ఇక్కడ హెచ్‌డిటిగా పనిచేసిన కె. వరహాలరావు పరవాడ పోస్టింగ్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నట్టు రెవెన్యూ వర్గాల్లో గుసగుసలు విన్పిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చక్రం తిప్పిన వరహాలు తిరిగి ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసేందుకు ఉవ్విళ్లూరుతున్నట్టు సమాచారం. అయితే ఆయన్ను అడ్డుకునేందుకు జనసేన, తెలుగుదేశం నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు కార్యాలయం మెట్లెక్కేందుకు సయితం అయిష్టత చూపిన ఆయనను ఇక్కడి తహశీల్దార్‌గా నియమిస్తే తాము ఆందోళనకు దిగుతామని టిడిపి నాయకులు చెబుతున్నారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరవాడ హెచ్‌డిటిగా వరహాలు పాదం మోపారు. అనంతరం ఆయన నాలుగేళ్ల పాటు మండలంలో అన్నింటా తాన్కె చక్రం తిప్పారు. ఆయన కాలంలోనే జగనన్న ఇళ్ల స్థలాల సేకరణ, పెదముషిడివాడ, దేశపాత్రునిపాలెం, ఏడు మెట్ల మర్రిపాలెం ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ జరిగింది. అలాగే పెదముషిడివాడలో భూ అక్రమణలు, భూ వివాదాలు పెరిగిపోవడానికి ఆయన అందించిన ప్రోత్సాహాన్ని ఇప్పటికీ టిడిపి నాయకులు మరవ లేకపోతున్నారు. పెదముషిడివాడలో రియల్టర్లకు మేలు చేకూర్చేందుకు రికార్డులను సయితం ఇష్టారాజ్యంగా మ్యూటేషన్ చేసినట్టు ఆయనపై అరోపణలున్నాయి. దీనిపై అనేక మంది సివిల్ కోర్డులకు వెళ్లాల్సిన అవశ్యకత ఏర్పడిందని చెబుతున్నారు. పెదముషిడివాడలో ల్యాండ్ పూలింగ్ కోసం సేకరించిన వందలాది ఎకరాల్లో రెవెన్యూ ఉద్యోగుల బినామీలను చేర్చి వారికి లబ్ధి చేకూర్చేందుకు సయితం ఆయన విశ్వప్రయత్నాలు చేయడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులే వరహాలుకు వ్యతిరేకంగా పలు ఫిర్యాదులు చేశారు. అలాగే పరవాడకు చెందిన ఒక విఆర్వో విదేశీ పర్యటనకు ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే నెలలు తరబడి వెళ్లడంతో దాన్ని మేనేజ్ చేసేందుకు డిఓడిగా ఉన్న వరహాలు చేయూతనిచ్చినట్టు ఫిర్యాదులున్నాయి. 2019నుంచి నాలుగేళ్ల పాటు ఏక చత్రాధిపతిగా పరవాడను ఏలిన హెచ్‌డిటి వరహాలు 2023లో రోలుగుంట మండలానికి బదిలీ అయ్యారు. అక్కడే తహశీల్దార్‌గా పదోన్నతి రావడంతో అదేమండలంలో తహశీల్దార్‌గా పనిచేస్తూ మార్చిలో నిర్వహించిన ఎన్నికల బదిలీల్లో విజయనగరం జిల్లాకు వెళ్లారు. అతర్వాత జిల్లాకు తిరిగి వచ్చి పరవాడలో తిష్టవేయాలన్న ఉరకలేసే ఉత్సాహంతో పావులను కదుపుతున్నట్టు రెవెన్యూ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతుంది. ఇందుకోసం తొలుత స్పీకర్ రేస్‌లో ఉన్న మాజీ మంత్రితో అనకాపల్లి కలెక్టర్‌కు సిఫార్స్ చేయించుకున్న ఆయన అనంతరం టిడిపి వర్గాల్లో

వ్యతిరేకతరావడంతో సిసిఎల్‌ఎలో గతంలో తనకున్న పరిచయాలు వాడుకుని సిఫార్స్‌లు చేయించుకుంటున్నట్టు రెవెన్యూవర్గాల్లో గుసగుసలు విన్పిస్తున్నాయి. నిజానికి సిసిఎల్ఏ నుంచి తశీల్దార్ శిక్షణ కోసం వచ్చే వారికి మాత్రమే కోరిన పోస్టింగ్‌లు ఇవ్వొచ్చు. కాని ఇక్కడే హెచ్‌డిటిగా పనిచేసి తహశీల్దార్ పదోన్నతి పొందిన వ్యక్తికి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నుంచి సిఫార్స్‌లు ఒట్టిమాటే అంటున్నారు. ఏది ఏమైనా ఒకటి రెండు రోజుల్లో జరిగే తహశీల్దార్ బదిలీలు(ఎన్నికల అనంతరం సర్దుబాటు)పరవాడ పైరవీల వ్యహారాన్ని బహిర్గతం చేయనున్నాయి.